# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
## (UGC - AUTONOMOUS)

### Helping Hands Program

The department of MCA along with NCC cadets had organized a program in Chaitanya Orphanage home on 5th November 2017 at Madanapalle. NCC cadets and MCA students participated in this program. MCA students donated a water pumping motor along with food accessories. The NCC cadets donated study materials to be orphanage children. The Head, Department of Computer Applications motivated the children in a positive manner. MCA students and NCC cadets shared their knowledge with the orphanage students.




Press Release



వంటసామగ్రి, మోటారు అందజేస్తున్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి**

**మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే :** విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవాగుణాన్ని అలవర్చుకోవాలని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ నవీన్ అన్నారు. విద్యార్థులంతా కలసి చందాలు వేసుకుని స్థానిక చైతన్య అనాథాశ్రమంలోని విద్యార్థుల సౌకర్యార్థం నీటి పంపింగ్ కోసం అవసరమైన మోటారు, వంట సామగ్రి, విద్యాసామగ్రిని ఆదివారం ఆశ్రమ నిర్వాహకుడికి అందజేశారు. కార్యక్రమంలో ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ పావని, చైతన్య ఆశ్రమ నిర్వాహకుడు ఆనంద్‌తో పాటు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



**అనాధ పిల్లలకు విద్యాసామగ్రి వితరణ**

చైతన్య అనాధాశ్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

కురబలకోట, నవంబర్ 5 ప్రభాతవార్త : అంగళ్ళుకు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్‌సిసి, ఎంసిఏ విద్యార్థులు మదనపల్లెలోని చైతన్య అనాధ శరణాలయంలోని పిల్లలకు విద్యాసామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. అనాధ పిల్లల నీటి పంపింగ్ కోసం మోటార్, వంట సామాగ్రి, పిల్లలు చదువుకోవడానికి పలకలు, పెన్సిళ్ళు, నోటు పుస్తకాలు, పెన్నులు తదితర సామాగ్రిని అందజేశారు. డబ్బు ఉంటే గొప్పవాడు కాదు...మంచితనం ఉన్నవాడే గొప్పవాడన్న నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు ముందుకు రావడం పట్ల ఎంసిఏ విభాగాధిపతి డాక్టర్ పావని సంతోషంగా ఉందని, అంతేకాకుండా ఎదుటివారిని చూసి ప్రేమగా ఓ చిరునవ్వు నవ్వితే ఓ బహుమతని కితాబు ఇచ్చారు. ఎన్‌సిసి అధికారి నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Mon, 06 November 2017
epaper.vaartha.com//c/23473036